క్లుప్తంగా

వాసవీమాతకు భరతమాత అలంకరణ



స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక అలంకరణలో కన్యకా పరమేశ్వరి అమ్మవారు

రామచంద్రపురం రూరల్: మండలంలోని ద్రాక్షారామలో వేంచేసియున్న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక అలకంరణలో మంగళవారం భక్తులను అలరించారు. ద్రాక్షారామ, వెలంపాలెం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండా రంగులతో, జెండాలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. సంఘ అధ్యక్షుడు పసుమర్తి శ్రీరామకృష్ణ, కార్యదర్శి అప్పన రాజశేఖర్, కోశాధికారి వెచ్చా కిషోర్‌ల ఆధ్వర్యంలో అమ్మవారిని అలంకరించి ఆలయ ఆవరణలో జాతీయ జెండా ఎగురవేశారు.

నేడు మండపేటలో ట్రాఫిక్ మళ్లింపు

మండపేట: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మండపేట పర్యటన నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం 1 గంట నుంచి రాత్రి 10 గంటల వరకు పట్టణంలో ట్రాఫిక్‌ను మళ్లించినట్టు రామచంద్రపురం డీఎస్పీ టీఎస్ ఆర్‌కే ప్రసాద్ తెలిపారు. నిర్ణీత సమయంలో త్రీ, ఫోర్ వీలర్స్ వాహనాలను పట్టణంలోకి అనుమతించమన్నారు. రామచంద్రపురం వైపు నుంచి ఆలమూరు, రాజమహేంద్రవరం వైపు వెళ్లాల్సిన వారు బైపాస్ రోడ్డు మీదుగా, ఆలమూరు వైపు నుంచి రామచంద్రపురం వైపు వెళ్లాల్సిన వారు బైపాస్ రోడ్డు మీదుగా వెళ్లాలన్నారు. కపిలేశ్వరపురం వైపు నుంచి రామచంద్రపురం, రాజమహేంద్రవరం వైపు వెళ్లాల్సిన వారు మారేడుబాక నుంచి పులగుర్త మీదుగా మళ్లించామని, ప్రయాణికులు సహకరించాలని కోరారు. రాయవరం వైపు నుంచి చంద్రబాబు పర్యటనకు వచ్చే వారి వాహనాలకు ఆర్టీసీ బస్టాండు వద్ద సూర్య కన్వెన్షన్ హాల్ వద్ద, అలాగే అంగర, ఏడిద వైపు నుంచి వచ్చే వాహనాలకు ఏడిద రోడ్డులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో పార్కింగ్ ఏర్పాటు చేసినట్టు డీఎస్పీ ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సేవా కార్యక్రమాలు సామాజిక బాధ్యత

కపిలేశ్వరపురం: గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే సేవా కార్యక్రమాలు సామాజిక బాధ్యతగా భావించాలని పలువురు ప్రముఖులు అన్నారు. ఏసు స్ఫూర్తి సహాయ పరిచర్య, శ్రీ క్లినికల్ ల్యాబొరేటరీ సంయుక్త ఆధ్వర్యంలో అంగరలో మంగళవారం ఉచిత రక్త పరీక్షలు, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. 50 మందికి ఉచిత రక్త పరీక్షలు చేశారు. 31 మంది రక్తదానం చేశారు. వారికి ప్రముఖుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. రక్తదానం చేసిన వైఎస్సార్ సేవాదళ్ మండల కన్వీనర్ పాలింగి కృష్ణకిశోర్‌ను పలువురు అభినందించారు. శిబిరం నిర్వాహకులు బళ్ళ రాజేష్ కుమార్, అడ్డాల సాయికుమార్, కె.సుధాకర్‌లను ఎస్సై జి.చంటి, అంగర విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ ఎస్.షాలెమ్‌రాజు, సొసైటీ చైర్మన్ గంగుమళ్ల రాంబాబు అభినందించారు.

అతడి నేత్రాలు అజరామరం



ఆంజనేయులు (ఫైల్)

కాజులూరు: గ్రామానికి చెందిన యర్రం ఆంజనేయులు (49) మంగళవారం గుండెపోటుతో మృతి చెందాడు. కొల్లు వెంకన్న ఫౌండేషన్ సభ్యులు మృతుడి భార్య కనకమహాలక్ష్మి, కుమారుడు రవితేజలను నేత్రదానానికి ఒప్పించి కాకినాడ బాదం బాలకృష్ణ ఐ బ్యాంక్‌కు అందజేశారు. నేత్రదానంలో శరీరానికి ఎటువంటి గాయాలు కావని వైద్యులు కేవలం కంటి రెటీనాను మాత్రమే సేకరించి తీసుకువెళతారన్నారు. నేత్రదానానికి అంగీకరించిన ఆంజనేయులు కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు.

బీమా సొమ్ము పంపిణీ

కె.గంగవరం: మండలంలోని ఊడిమూడికి చెందిన పేరాబత్తుల వెంకట శ్రీనివాస్ (45) అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో సర్పంచ్ కోటిపల్లి సుబ్బారావు, పార్టీ నాయకుడు సాదా వెంగళరావు తక్షణం ప్రభుత్వం నుంచి అందే రూ.10 వేల బీమా సొమ్మును శ్రీనివాస్ ఇంటికి వెళ్లి వారి కుటుంబానికి అందించారు.

మాచర హైస్కూల్ పూర్వ విద్యార్థినికి మెడికల్ సీట్

కపిలేశ్వరపురం: మాచర జెడ్పీ ఉన్నత పాఠశాలలో టెన్త్ వరకూ చదివిన మేడిశెట్టి సత్యశ్రీ నీట్ పరీక్షలో ప్రతిభ కనబరిచి ఎంబీబీఎస్ సీటు దక్కించుకుంది. దీంతో మంగళవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థిని సత్యశ్రీని పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పలువురు సామాజికవేత్తలు నగదు బహుమతులను అందజేశారు. సర్పంచ్ వాసంశెట్టి సునీత, హెచ్ఎం రమాదేవి, పాఠశాల పీఎంసీ చైర్మన్ అరిగెల జానకీదేవి, ఎంపీటీసీ సుంకర వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ కర్రెడ్ల శ్రీను, సీనియర్ ఉపాధ్యాయులు వాడ్రేవు శ్రీనివాసరావు, అతవ రాంబాబు పాల్గొన్నారు.



ముచ్చుమిల్లిలో జాతీయ జెండా ఎగురవేసి వందనం సమర్పిస్తున్న ఆర్డీవో సింధు సుబ్రహ్మణ్యం



రామచంద్రపురం కోర్టు ప్రాంగణంలో జెండా ఎగురవేసిన సివిల్ జడ్జి మాధవీదేవి తదితరులు



గొల్లపాలెంలో ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తున్న నాయకులు



కపిలేశ్వరపురంలో జెండా ఎగురవేసి మాట్లాడుతున్న జెడ్పీటీసీ, ఎంపీపీ



మండపేట ఎంపీడీఓ కార్యాలయం వద్ద గాంధీకి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీలు

మహాత్ముల త్యాగఫలమే స్వాతంత్ర్యం

- రాజ్యసభ సభ్యుడు బోస్
- రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



క్యాంపు కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేసి మాట్లాడుతున్న ఎంపీ బోస్

రామచంద్రపురం: ఎంతో మంది మహాత్ముల త్యాగఫలమే స్వాతంత్ర్య దినోత్సవమని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్‌చంద్రబోస్ అన్నారు. నియోజకవర్గంలో స్వాతంత్ర్య వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎంపీ బోస్ క్యాంపు కార్యాలయం వద్ద ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. అనంతరం స్వీట్లు పంచి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీ బోస్ తనయుడు సూర్యప్రకాశ్, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, పార్టీ పట్టణ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్‌లు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ చింతపల్లి నాగేశ్వరరావు, కౌన్సిలర్‌లు కేతా శ్రీను తదితరులు పాల్గొన్నారు. మంత్రి వేణు క్యాంపు కార్యాలయం వద్ద ఆయన తనయుడు నరేన్ జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ విశిష్టతను తెలిపారు.

ఆర్డీవో కార్యాలయం వద్ద..

పట్టణంలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయం వద్ద ఆర్డీవో పి.సింధూ సుబ్రహ్మణ్యం జాతీయ జెండా ఎగురవేశారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వీట్లు పంచి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం ముచ్చుమిల్లి రోడ్డులోని బెతస్థ అనాథ ఆశ్రమంలో జరిగిన కార్యక్రమంలో ఆర్డీవో పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులకు నూతన వస్త్రాలు, కళాశాల విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసి శుభాకాంక్షలు చెప్పి స్వీట్లు పంచారు. పట్టణంలోని సబ్ కోర్టు ప్రాంగణంలో సీనియర్ సివిల్ జడ్జి కె.మాధవీదేవి, జూనియర్ సివిల్ జడ్జి ఎస్.నాగేశ్వరరావునాయక్‌లు పాల్గొని జాతీయజెండా ఎగురవేశారు. బార్ అసోసియేషన్ కార్యాలయం వద్ద అసోసియేషన్ పిల్లి మురళీమోహన్ వెంకటరమణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జూనియర్ విద్యాసంస్థల్లో హెచ్ఎం టి.వీర్రెడ్డి అధ్యక్షతన స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. కృత్తివెంటి ట్రస్టు ద్వారా ఇచ్చినటువంటి 65 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలను అందజేశారు. కౌన్సిలర్లు తోట అమ్మాజీ, కేతా సుజాత, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.సోమశేఖరరావు, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వై.పద్మజ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక హెడ్ పోస్టాఫీసు వద్ద అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ కె.శ్రీధరన్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

కాజులూరులో..

కాజులూరు: మండల గ్రామాల్లో స్వాతంత్ర్య వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యాలయాల్లోనూ జాతీయ జెండాను ఆవిష్కరించి, చాక్లెట్లు, స్వీట్లు పంచారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మాత భారతి, గొల్లపాలెం పీహెచ్‌సీలో జెడ్పీటీసీ వనుం వెంకటసుబ్బారావు, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ బి.సాయి సత్యనారాయణ, గొల్లపాలెం , తణుకువాడ పీఏసీఎస్‌ల వద్ద చైర్మన్లు సత్తి శ్రీరామారెడ్డి, పితాని సుబ్రహ్మణ్యం, కాజులూరు లేబర్ కాంట్రాక్ట్ సొసైటీ వద్ద కార్యదర్శి పెంకే సత్యనారాయణ, పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా పాఠశాలల పేరెంట్స్ కమిటీ చైర్మన్లు మువ్వన్నెల జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. గొల్లపాలెంలో స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

మది నిండా.. మువ్వన్నెల జెండా

రామచంద్రపురం రూరల్: ప్రజలందరి మది నిండా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. రామచంద్రపురం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అంబటి భవాని జాతీయ జెండా ఎగురవేశారు. జెడ్పీటీసీ మేర్నీడి వెంకటేశ్వరరావు, తదితర సిబ్బంది, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పి. తేజేశ్వరరావు జెండా ఎగురవేశారు. డిప్యూటీ తహసీల్దార్లు జి.శ్రీనివాస్, కె.మహాలక్ష్మినాయుడు, ఆర్ఐ పెంకే సత్య మునీశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు. ద్రాక్షారామ పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై బి.వినోద్ జెండా ఎగురవేశారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోను జాతీయ జెండా ఎగురవేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాలల వద్ద, గ్రామ సచివాలయాల వద్ద ప్రజాప్రతినిధులు జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ద్రాక్షారామ మాణిక్యాంబా సమేత భీమేశ్వరస్వామి ఆలయం వద్ద మొదటిసారిగా ఆలయ ఈఓ పితాని తారకేశ్వరరావు ఆధ్వర్యంలో జాతీయ జెండాకు వందనం చేశారు.

కె.గంగవరంలో..

కె.గంగవరం: మండలంలోని గ్రామ పంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీపీ కార్యాలయం వద్ద ఎంపీపీ పంపన నాగమణి జెండా ఎగురవేశారు. జెడ్పీటీసీ ఓబులనేని శ్రీవరలక్ష్మి, మాజీ మండల కన్వీనర్ ఓబులనేని రాజ్‌కుమార్, బీసీ నాయకులు పంపన సుబ్బారావు, సొసైటీ అధ్యక్షులు సాదా వెంగళరావు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే వివిధ కార్యాలయాల వద్ద ఆయా అధికారులు జాతీయజెండాకు వందనం చేశారు.

ఉప్పొంగిన దేశ భక్తి

మండపేట: స్వాతంత్ర్య దినోత్సవ వేళ సంబరాలు అంబరాన్నంటాయి. దేశ భక్తిని చాటుతూ వాడవాడలా మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం మండపేటలో ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, రాజకీయ పార్టీల ఆఫీసుల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం, రాజారత్న సెంటర్‌లోని దివంగత వైఎస్సార్ విగ్రహం వద్ద ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి, పార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి రాజుబాబు, ఎంపీపీ వుండమట్ల శ్రీనివాస్, వైస్ చైర్మన్ పిల్లి గణేశ్వరరావు, సొసైటీ చైర్మన్ పెంకే గంగాధర్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. పట్టణంలో పలుచోట్ల జరిగిన వేడుకల్లో ఎమ్మెల్సీ తోట పాల్గొని జెండా ఆవిష్కరించారు. టీడీపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ టీఆర్ రాజేశ్వరరావు జెండాను ఆవిష్కరించారు.



మండపేటలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తదితరులు

మండలంలో..

స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ ఐ. రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ వుండమట్ల శ్రీనివాస్, జెడ్పీటీసీ సభ్యురాలు కుడిపూడి భవాని తదితరులు పాల్గొని స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. కేశవరంలో వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద పార్టీ రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు, సొసైటీ వద్ద చైర్మన్ ముక్కపాటి శ్రీనివాస్, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పెదపాటి సత్యనారాయణ, అర్తమూరులో సర్పంచ్ గొలుగూరి అన్నపూర్ణ, మండల మాజీ ఉపాధ్యక్షుడు విజయభాస్కరరెడ్డి దంపతులు, ద్వారపూడిలో సర్పంచ్ ఈతకోట కిన్నెర, ఉప సర్పంచ్ తులా శేషారావు, సొసైటీ చైర్మన్ తులా శ్రీరంగారావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు దంతులూరి శ్రీరామవర్మ, ఏడిదలో సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, వైస్ ఎంపీపీ పసుమర్తి నాగబాబు, సొసైటీ చైర్మన్ రామిశెట్టి శ్రీహరిబాబు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పలివెల సుధాకర్, పాలతోడులో సర్పంచ్ పిల్లా వెంకటలక్ష్మి, గ్రామ కమిటీ అధ్యక్షుడు అరవరాజు దంపతులు, మెర్నిపాడులో సర్పంచ్ గారపాటి సౌజన్య, పార్టీనేత అశోక్‌కుమార్ దంపతులు, మారేడుబాకలో సర్పంచ్ మట్టపర్తి గోవిందరాజు, వై సీతానగరంలో ఉప సర్పంచ్ వరదా చక్రవర్తి, జెడ్ మేడపాడులో సర్పంచ్ కంచర్ల చంద్రశేఖర్ వేడుకల్లో పాల్గొని జెండా వందనం చేశారు.

కపిలేశ్వరపురం: మండలంలోని తాతపూడి, కపిలేశ్వరపురం, అంగర, పడమర ఖండ్రిక, వెదురుమూడి, వల్లూరు, నేలటూరు, నిడసనమెట్ట, అచ్యుతాపురం, వడ్లమూరు, కాలేరు, నల్లూరు, టేకి, మాచర, నాగులచెరువు, కోరుమిల్లి, వాకతిప్ప, అద్దంకివారిలంక, కేదారిలంక గ్రామాల్లో మంగళవారం జాతీయ పతాకాలను ఎగుర వేశారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ శాఖలు, ప్రజా సంఘాల కార్యాలయాలు వద్ద వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు, యువకులు భారత్‌మాతాకి జై అంటూ నినదించారు. దేశ నాయకుల వేషధారణలో చిన్నారులు అలరించారు. కపిలేశ్వరపురంలో పాస్టర్స్ క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్‌లో పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు రూబెన్, ఎండేవిడ్, కె.కిరణ్‌పాల్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పారిశుధ్య కార్మికులను సత్కరించి వస్త్రాలను పంపిణీ చేశారు.



కె.గంగవరం ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ నాగమణి తదితరులు



రామచంద్రపురం ఎంపీపీ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ భవాని తదితరులు

త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం

రాయవరం: ఎందరో త్యాగధనుల పోరాటాల ఫలితమే నేటి స్వేచ్ఛా స్వాతంత్ర్యమని రాష్ట్ర కళలు, సాంస్కృతిక శాఖ సీఈవో రేగుళ్ల మల్లికార్జునరావు అన్నారు. సోమేశ్వరంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోట వెంకట్రావు, నాయకుడు మద్దా మదుసూధనరావు పాల్గొన్నారు.రాయవరం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ నౌడు వెంకటరమణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పసలపూడి జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సర్పంచ్ కడలి పద్మావతి, ఎస్సై నరేష్, వైఎస్సార్ సీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతా సుబ్బారెడ్డి, పారిశ్రామికవేత్తలు చింతా కృష్ణారెడ్డి, చింతా బాబులు, చైతన్య రాజబాబు, సొసైటీ చైర్మన్ చింతా రామ్మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కర్రి విజేత, కోట శ్రీలక్ష్మి పాల్గొన్నారు. పసలపూడి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చైతన్య రాజబాబు స్పోర్ట్స్ కిట్స్ అందించారు. అలాగే మెరిట్ విద్యార్థులకు పారిశ్రామికవేత్త చింతా సుబ్బారెడ్డి బహుమతులు అందించారు.



సోమేశ్వరం వేడుకల్లో రాష్ట్ర కళలు, సాంస్కృతిక శాఖ సీఈవో రేగుళ్ల మల్లికార్జునరావు



రాయవరం మండల పరిషత్ కార్యాలయం వద్ద పతాకావిష్కరణ చేస్తున్న ఎంపీపీ వెంకటరమణ

ఉత్తమ సేవలకు పురస్కారాలు





అమలాపురంలో మంత్రి జోగి రమేష్ నుంచి అవార్డు అందుకుంటున్న కపిలేశ్వరపురం ఎంపీడీఓ రామకృష్ణారెడ్డి, కపిలేశ్వరపురం ఏఓ రమేష్ కుమార్, ఉత్తమ యానిమేటర్ అవార్డును అందుకుంటున్న శ్రీదేవి, తహసీల్దార్ రాజేశ్వరరావు, నాల్గవసారి ఉత్తమసేవా పురస్కారం అందుకుంటున్న ఎంపీడీఓ రాజు, కమిషనర్ రామ్‌కుమార్, ఎస్ఐ అప్పారావు, తహసీల్దార్ వైద్యనాథశర్మ, పామర్రు ఎస్సై జానీ బాషా, రామచంద్రపురం రూరల్ ఎస్సై సురేష్‌బాబు



అల్లాడి మల్లేశ్వరరావు

కపిలేశ్వరపురం: ఎంపీడీఓ ఎం.రామకృష్ణారెడ్డి, ఏవో కేవీఎస్‌రమేష్‌కుమార్, టేకి వీఆర్వో అల్లాడి మల్లేశ్వరరావులు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పురస్కారాలను ఎంపికయ్యారు. జిల్లా కేంద్రం అమలాపురంలో మంగళవారం నిర్వహించిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి జోగి రమేష్, కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతుల మీదుగా వారు పురస్కారాలను అందుకున్నారు. మండలంలోని 19 గ్రామాల్లో ప్రభుత్వ శాఖలను సమన్వయపరుస్తూ అభివృద్ధి పథన నడిపిస్తున్న ఎంపీడీఓ రామకృష్ణారెడ్డికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. 15 రెవెన్యూ గ్రామాల్లో వ్యవసాయ వ్యవసాయాభివృద్ధికి కృషి చేస్తున్న ఏఓ రమేష్‌కుమార్‌ను అభినందించారు.

ఉత్తమ యానిమేటర్‌గా శ్రీదేవి

రాయవరం: వెదురుపాక యానిమేటర్ ఎం.శ్రీదేవి ఉత్తమ యానిమేటర్ అవార్డును అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం అమలాపురంలో జరిగిన కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖమంత్యులు జోగి రమేష్ చేతుల మీదుగా అవార్డును అందుకుంది.



మంత్రి అప్పలరాజు చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న ఏపీపీ గంగాదేవి

మండపేటకు అవార్డుల పంట

మండపేట: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ సేవలకు గాను మండపేట పట్టణ, మండలానికి చెందిన అధికారులు, ఉద్యోగులకు పలు అవార్డులు దక్కాయి. ఎంపీడీఓ ఐ. రాజుకు వరుసగా నాల్గవ ఏడాది ఉత్తమ ఎంపీడీఓగా సేవా పురస్కారం దక్కగా, తహసీల్దార్ టీఆర్ రాజేశ్వరరావు ఈ ఏడాది రెండు పురస్కారాలు లభించాయి. మున్సిపల్ కమిషనర్ టి రామ్‌కుమార్, పట్టణ ఎస్ఐ కోన అప్పారావు, మండల ప్రత్యేకాధికారి డాక్టర్ ఓ.రామకృష్ణ, హౌసింగ్ ఏఈ దాసు, సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహసీల్దార్ టి సుబ్బరాజుకు ఉత్తమ సేవా పురస్కారాలు దక్కాయి. జిల్లా కేంద్రం అమలాపురంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి జోగి రమేష్, కలెక్టర్ హిమాన్షుశుక్లా చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.

ఏపీపీ గంగాదేవికి ఉత్తమ సేవా పురస్కారం

కాజులూరు: కాకినాడ జిల్లా మూడో అదనపు కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ) సత్తి గంగాదేవి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం జరిగిన వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, కలెక్టర్ కృతికా శుక్లా చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. జిల్లాలో న్యాయ విభాగం నుంచి ఏకైక వ్యక్తిగా ఈ ఏడాది అవార్డు అందుకోవడంపై గంగాదేవి ఆనందం వ్యక్తం చేశారు.

రామచంద్రపురం/కె.గంగవరం/రామచంద్రపురం రూరల్: నియోజకవర్గానికి చెందిన ఉత్తమ సేవలు అందించిన పలువురు అధికారులు స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఇన్‌చార్జ్ మంత్రి జోగి రమేష్ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డులను ప్రశంసా పత్రాలను అందుకున్నారు. పురస్కారాలు అందుకున్న వారిని ప్రజాప్రతినిధులు, సహచరులు, సిబ్బంది అభినందించారు.

అలరించిన చిన్నారుల వేషధారణలు



స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ఉన్న చిన్నారులతో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

మండపేట: స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో పట్టణంలోని 27వ వార్డు మున్సిపల్ స్కూల్ చిన్నారులు అలరించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, ఝాన్సీలక్ష్మీబాయి తదితర ప్రముఖుల వేషధారణలతో వారు అందరినీ ఆకట్టుకున్నారు. వేడుకలకు హాజరైన ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి, వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి రాజుబాబు, ఏఎంసీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, యువజన విభాగంనేత చోడే శ్రీకృష్ణ తదితరులు చిన్నారులను అభినందించారు.

ఘనంగా ఎస్‌బీఎస్‌ఆర్ ట్రస్టు వార్షికోత్సవం

విద్యార్థులకు రూ.30 వేల విలువైన పురస్కారాల పంపిణీ



విద్యార్థులకు పురస్కారాలు అందిస్తున్న సర్పంచ్ అన్నపూర్ణ, ట్రస్టు చైర్మన్ బులిస్వామిరెడ్డి

మండపేట: దాతల అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అర్తమూరు సర్పంచ్ గొలుగూరి అన్నపూర్ణ, మండల మాజీ ఉపాధ్యక్షుడు విజయభాస్కరరెడ్డి దంపతులు విద్యార్థులకు సూచించారు. గ్రామంలోని ఎస్‌బీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు 28వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఏటా మాదిరి అర్తమూరు శ్రీసత్యభాస్కర జెడ్పీ ఉన్నత పాఠశాల, తాపేశ్వరంలోని శ్రీపోలిశెట్టి సత్తిరాజు భూషణం జెడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు శ్రీసత్యలక్ష్మణ పురస్కారాల పంపిణీ మంగళవారం ఘనంగా నిర్వహించారు. అర్తమూరులో ట్రస్టు చైర్మన్ సత్తి బులిస్వామిరెడ్డి, తాపేశ్వరంలో ట్రస్టు వైస్ చైర్మన్ సత్తి లక్ష్మణరెడ్డి ఆధ్వర్యంలో 4 నుంచి 10వ తరగతి వరకూ మొదటి మూడు స్థానాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ.30,000 విలువైన పురస్కారాలు పంపిణీ చేశారు. అర్తమూరులో సర్పంచ్ అన్నపూర్ణ, విజయభాస్కరరెడ్డి దంపతులు, బులిస్వామిరెడ్డి విద్యార్థులకు మేధస్సును పెంపొందించే పుస్తకాలను అందజేశారు. అలాగే జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో 10వ తరగతిలో మొదటి మూడు స్థానాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రభుత్వ నగదు ప్రోత్సాహంతో పాటు సర్పంచ్ దంపతులు సొంతంగా నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు రామచంద్రపురంనకు చెందిన ఇళ్ల చినబాబు బహుమతులు పంపిణీ చేశారు. ఎంపీటీసీ సభ్యురాలు మండ సుమలత, పార్టీ నేత గొలుగూరి సందీప్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ కొవ్వూరి నాగిరెడ్డి, రెడ్డి సంఘం జిల్లా నాయకుడు కర్రి వీర్రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు మండ నాగిరెడ్డి, సచివాలయ కన్వీనర్ గొలుగూరి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

వార్డు సభ్యురాలిగా గనిలక్ష్మి ఏకగ్రీవం

కాజులూరు: మండలంలో గ్రామ పంచాయతీ ఉపఎన్నికల ప్రక్రియ ముగిసింది. మండలంలో 26 గ్రామ పంచాయతీలకు గాను గొల్లపాలెం గ్రామ పంచాయతీలో 10 వార్డు సభ్యుడిగా పనిచేసిన పోలిశెట్టి వీరేశ్వరరావు మృతి చెందటంతో అధికారులు ఉపఎన్నిక ప్రక్రియ చేపట్టారు. అయితే ఈ ఉప ఎన్నికలో వీరేశ్వరరావు భార్య పోలిశెట్టి గనిలక్ష్మి ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఆమెను విజేతగా ప్రకటిస్తూ రిటర్నింగ్ అధికారి ఏఈ వర్ధన్ నియామక పత్రాన్ని అందజేశారు. గనిలక్ష్మిని సర్పంచ్ పోతురాజు ప్రసన్నమౌనిక, ఉప సర్పంచ్ తాడి భువనేశ్వరిదేవి తదితరులు అభినందించారు.